NARAYANA MEDICAL INSTITUTIONS

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి. నారాయణ | సంపుటి : 03 | సంచిక : 03 | అక్టోబర్ - 2015 | ఎడిటర్: ఫయాజ్ | వెల అమూల్యం



## మధుర జ్ఞాపకంగా మారిన మంత్రి నారాయణ కుమార్తె వివాహం



రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరి నారాయణ గారి కుమార్తె వివాహం అక్టోబరు 30వతేదీ చూడచక్కని వేడుకగా , చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా నిలిచింది. విశాఖపట్నానికి చెందిన మంత్రి గంటాశ్రీనివాసరావు కుమారుడు రవితేజతో మంత్రి నారాయణ కుమార్తె శరణి పెళ్లి తెలుగు సంప్రదాయాలను మేళవించుకుని అట్టహాసంగా జరిగింది. మంత్రి నారాయణ తన స్థోమతను ప్రేమగా మార్చి నాలుగుకాలాలు చెప్పుకునే విధంగా ఈ పెళ్లిని చేశారు. నారాయణ వైద్యవిద్యా సంస్థల పక్కనున్న ఖాళీస్థలంలో పెళ్లి వేడుకకు బ్రహ్మాండమైన వేదికను నిర్మించారు. వేలాది మంది ఆశీనులై చూసే విధంగా ప్రతిచోటా ప్రత్యేకతతో రంగరించి కళాసృష్టికి హద్దులే లేవ నిరూపించారు. చూడచక్కని పూలతో నేర్పుగా అలంకరించి వేదిక



వధూవరులతో వారి కుటుంబ సభ్యులు

ప్రాంగణాన్ని శోభాయమానంగా మార్చారు. ఇది కళ్యాణ వేదిక లేక రాజ దర్బారా అన్న [illegible] విధంగా [illegible] ధగధగలతో మెరిసిపోయింది. దీనికి తోడు పూల సువాసనలు, [illegible] పంజామరలు ఆహూతులను పైమరపించాయి. పెళ్లికి ఏర్పాటు చేసిన విందులోని వంటకాలు ఆహా అనిపించాయి. నెల్లూరు ఖ్యాతిని మరింత పెంచాయి. ప్రముఖులకు ఒక ప్రత్యేక స్థలాన్ని కేటాయించి మంచి పెళ్లి రుచులను చవి చూపించారు. గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు , సినీహీరోలు మెగాస్టార్, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి, నందమూరి యువరత్న, ఎమ్మెల్యే బాలకృష్ణ విచ్చేసి వధూవరులకు ఆశీస్సులను అందజేశారు. 15మందికి పైగా మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, సినీరంగ ప్రముఖులు, అన్ని రంగాల ప్రముఖులు అసంఖ్యాకంగా తరలివచ్చారు. వధూవరులను ఆశీర్వదించి పెళ్లికే కొత్త కళను తెచ్చారు. పెళ్లికి వచ్చిన మంత్రులు, ప్రముఖులతో నెల్లూరు నుంచి చింతారెడ్డిపాలెం వరకు కొత్త శోభ సంతరించుకుంది. రెండు గంటలపాటు ఆ ప్రాంతమంతా ప్రముఖుల కార్లు, వాహనాలతో నిండిపోయింది. ఈ వాహనాలను పార్కింగు చేసేందుకు విశాలమైన స్థలాన్ని ఎంపికచేసి చక్కటి ఏర్పాట్లు చేశారు. పెళ్లికి వేల సంఖ్యలో జనం తరలివచ్చారు. ఒక గొప్ప వేడుకగా మార్చేశారు. గతంలో ఇలాంటి పెళ్లి వేడుకను నెల్లూరు జిల్లా చూడలేదు. అందుకే [illegible] లాంటి ఈ పెళ్లి నభూతో.



కాంతులీనిన కమనీయ కళ్యాణ వేదిక

3లో
బాలుడి కుడివైపు పుర్రె, ముఖానికి అరుదైన ప్లాస్టిక్ సర్జరీ

3లో
కన్ను ఎర్రబడితే కళ్లకలకేనా ?

4లో
వైద్యాచార్య డా॥ ఎన్. శివకుమార్

5లో
ఆక్యుపంచర్ చికిత్స విధానం

6లో
అరుదైన రెండు సర్జరీలు సక్సెస్

# మధుర జ్ఞాపకంగా మారిన మంత్రి నారాయణ కుమార్తె వివాహం




































(1) పల్లకిలో పెళ్లికూతురు
(2) పల్లకి నుంచి కుమార్తెను దింపుతున్న నారాయణ
(3) ఆహూతులకు వధూవరుల నమస్కారం
(4) వధూవరులతో మంత్రులు అచ్చెన్నాయుడు, పత్తిపాటి పుల్లారావు
(5) వధూవరులకు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు
(6) మంత్రి నిమ్మకాయల చినరాజప్ప
(7) మంత్రి పరిటాల సునీత
(8) సినీనటుడు చిరంజీవి
(9) సినీనటుడు బాలకృష్ణ
(10) ఎంపి మేకపాటి, జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి
(11) వియ్యంకులకు డి.శ్రీనివాస్ సన్మానం

# కన్ను ఎర్రబడితే కళ్లకలకేనా ?



కళ్ళు ఎర్రబడటమనే సాధారణ సమస్యను దిగువ ప్రశ్న జవాబులతో వివరించడమైంది.

ప్ర : **40 ఏళ్ల వయస్సు గల ఒక మహిళ కంట్లో నీళ్లుకారడం, ఎర్రబడటం, దురదలు , రెప్పల వాపు ఉంటే ఇది ఏమై ఉండవచ్చు ?**

జ : ఈ లక్షణాలను బట్టి చూస్తే ఇది 'అలర్జిక్ కంజక్టివైటిస్ (Allergic Conjunctivitis). ఇది హఠాత్తుగా రావచ్చు. దుమ్ము, ధూళి రేణువుల కారణంగా, కుక్కపిల్లల వంటి పెంపుడు జంతువుల రోమాల వల్ల రావచ్చు. ఈ వ్యాధికి యాంటిబయాటిక్స్ (Antibiotics) అవసరం లేదు. Olopatadine, Chlorpheneramine, Azalastine వంటి కంటి చుక్కల సరిపోతాయి.

ప్ర : **13 ఏళ్ల బాలిక కంటి రెప్పల వాపు, కళ్లు ఎర్రబడటం, కరకరలాడటం , రెప్పలు నొప్పిగా ఉండి పొలుసుల వలె రెప్పల అంచున ఉంటే దీనికి పరిష్కారం ఏమిటి ?**

జ : ఈ బాలిక Blepheritis అనే రెప్పల వ్యాధితో బాధపడుతోంది. ఇది ఎక్కువగా Menarche (పెద్ద మనిషి అవడం) సమయంలో ఎక్కువగా వస్తుంది. ఇది హార్మోన్ల ప్రభావం మూలంగా రెప్పల గ్రంధులలో నూనె పదార్థం ఇరుక్కొని పోవుట వలన వస్తుంది. అంతేకాక మొహం పై మొటిమలు కూడా వస్తాయి. దీనికి పరిష్కారం వేడి నీళ్లతో కాపడం. నొప్పితగ్గించే మాత్రలు Doxicycline 100mg మాత్రలు వాడవచ్చు. అంతేకాక రెప్పల అంచున ఉండే పొలుసులను శుభ్రం చేసి Ciplox Ointment వంటివి రాయవచ్చు.

ప్ర : **18 ఏళ్ల యువతి కళ్లలో కాంటాక్ట్ లెన్స్ (Contact Lenses) లు వాడుతోంది, రెండు రోజుల నుంచి కళ్ళు నొప్పి పెట్టడం, ఎరుపెక్కడం, నీరుకారడం, కరకరలాడే లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి పరిష్కారం ఏమిటి ?**

జ : మొదట ఆ యువతి కాంటాక్ట్ లెన్స్ వెంటనే ధరించడం ఆపివేయాలి. ఎందుకంటే ఇది కార్నియ (నల్లగుండు) ఇన్ఫెక్షన్ వచ్చినట్లు తెలుస్తుంది. కాంటాక్ట్ లెన్స్ నల్లగుడ్డు మీద రాసుకుని పై పొర పోయి క్రిములు ఆవాసం ఏర్పరుచుకుంటాయి. Giant Papillary Conjuctivitis కూడా వచ్చి ఉండవచ్చు, కాంటాక్ట్ లెన్స్ టైట్ అయివుండవచ్చు. దానివలన Tight Lens Syndrome కూడా వచ్చి ఉండవచ్చు. దీనికి యాంటిబయాటిక్స్, Artificial Tears, Cycloplegics వంటివి వాడాల్సి ఉంటుంది. కాంటాక్ట్ లెన్స్ కేస్ నుంచి కూడా Smear & Culture కు పంపవలసి రావచ్చు. దీంతో వ్యాధికారకం ఖచ్చితంగా నిర్ధారించవచ్చు.

ప్ర : **ఒక చంటి పిల్లవాని తల్లి కంట్లో నీరు కారడం, నొప్పికలగడం, ఎరుపెక్కడం వంటివి 2రోజుల నుంచి ఉన్నాయి. 2 రోజుల క్రితం చంటి పిల్లవాని గోరు తగిలినట్లు జ్ఞాపకం. ఇది ఏమై ఉండవచ్చు.**

జ : ఇది Traumatic Epithelial Defect గా నిర్ధారించవచ్చు. రెండు రోజులలో దానంతట అదే తగ్గిపోతుంది. అనగా నల్ల గుడ్డు మీది పై పొర రెండురోజుల్లో పెరిగి గాయాన్ని మాన్పివేస్తుంది. రెండు రోజుల్లో మాననప్పుడు ఎందుకు మాననీయక, ఎరుపు చాలా రోజులు ఉన్నట్లయితే Funglal Corneal Ulcer డెవలప్ అయిందని అర్థం Antibiotic Drops, Cycloplegic Drops, Artificial tears అవసరం అవుతాయి.

ప్ర : **28 ఏళ్ల యువకుడి కళ్లలో పుసులు ఎక్కువ వస్తున్నాయని, మూత్రంలో చీము వస్తుందని, కళ్లు ఎరుపెక్కి ,చెవి ముందర గ్రంధులు వాస్తున్నాయని అంటున్నాడు.దీనికి పరిష్కారంఏమిటి ?**

జ : ఇది Gonocollal Conjunctivitis. ఇది సుఖవ్యాధులున్న వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. పెన్సిలిన్ ఇంజక్షన్ ద్వారా కానీ అజిత్రొమైసిన్ 1 గ్రా ఇంజక్షన్ కానీ వాడి తగ్గించుకోవాలి కంటిలో Erythromycin ointment లేదా Crystalline Penicillin eye drops వాడి తగ్గించుకోవాలి అతని జీవిత భాగస్వామి కూడా వాడాలి.

ప్ర : **30 సంవత్సరముల వెల్డింగ్ చేసే యువకుని కంట్లో నలుసు పడ్డట్టుగా, ఎరుపెక్కడం, వెలుతురు చూడలేక పోవడం కంటిలో నీరు కారడం వంటివి ఉన్నాయి ? ఇది ఏమై ఉండవచ్చును.**



డా॥ జీవరత్నం
ఆప్తాలమాలజిస్ట్

జ : దీనిని Photophthalmia అంటారు. వెల్డింగ్ లైటు కిరణాలు కంటి నల్లగుడ్డు పై పొరు కాల్చివేయడం వలన వస్తుంది దీనికి యాంటిబయాటిక్స్ మరయు టియర్ డ్రాప్స్ వాడాలి. తీవ్రతను బట్టి Cycloplegics వాడు కోవాలి.

ప్ర : **12 సంవత్సరముల వయస్సు గల పాఠశాలకు వెళ్ళే బాలిక కంట్లో పుసులు కట్ట డం, ఎరుపెక్కడం, నీరు కారడం వంటి లక్షణాలతో స్కూలునుండి ఇంటికి వచ్చింది ఇటువంటి లక్షణాలే తన పాఠశాలలో ఉన్నాయని తెలిసింది ఇది కండ్లకలకేనా ?**

జ : అవును దీనినే Madras Eye అనికూడా అంటారు. ఎరుపు, పుసులు కట్టడం తగ్గినతర్వాత స్కూలుకు పంపవచ్చును. ఇది వైరస్ లేదా బ్యాక్టీరియా వలన రావచ్చు. eye drops Prophylactic గా ఇచ్చి కార్నియాల్ అల్సర్ రాకుండా నిరోధించవచ్చును.

## నారాయణలో బాలుడికి కుడివైపు పుర్రె, ముఖానికి అరుదైన ప్లాస్టిక్ సర్జరీ



ఆపరేషన్‌కు ముందు



ఆపరేషన్ మధ్యలో



ఆపరేషన్ మధ్యలో



ఆపరేషన్ తరువాత

నెల్లూరు ప్రాంతానికి చెందిన చందు(7)అనే బాలుడికి రోడ్డుప్రమాదం లో కుడివైపు తల భాగం, చెవి, ముఖం పూర్తిగా చర్మంతోపాటు బాగా దెబ్బతిన్నాయి. కుడివైపు పుర్రె, ఎముక భాగం బయటకు కనిపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆ బాలుడి బంధువులు నారాయణ ఆసుపత్రి లోని ప్లాస్టిక్ సర్జన్ డా॥ అమర్ రఘునారాయణ్ వద్దకు తీసు కొచ్చారు. డాక్టరు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించారు. అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించుకు ఆ గాయాన్ని బాగా శుభ్రపరచి బయటకు కనబడుతున్న పుర్రె ఎముక భాగాన్ని, కుడివైపు చెవి భాగాన్ని వెనుక భాగాన్ని షేవ్ సర్జరీ (స్కిన్ గ్రాఫ్టింగ్) ద్వారా అతికించారు. ఈ స్కిన్ గ్రాఫ్టింగ్ సర్జరీ ద్వారా గాయానికి ఎటువంటి ఇన్ఫెక్షన్ లేకుండా నయం చేసి డిశ్చార్జి చేశారు. డాక్టర్ అమర్ రఘు నారాయణ మాట్లాడుతూ నారాయణ ఆసుపత్రిలో అధునాతన యంత్రపరికరాలు, నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉన్నందు నే ఇటువంటి అరుదైన శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో చేయ గల్గుతున్నామని తెలిపారు. ప్లాస్టిక్ &కాస్మటిక్ సర్జరీలను ఎంతో విజ యవంతంగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సర్జరీ విభాగంలోని డాక్టర్ల బృం దాన్ని ఆసుపత్రి సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి అభినం దించారు.

# నారాయణ ఆస్పత్రిలో అరుదైన రెండు సర్జరీలు సక్సెస్



విలేఖరుల సమావేశంలో వివరాలను తెలియజేస్తున్న హాస్పిటల్ ప్రముఖులు

నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో కార్డియో థొరాసిక్, వాస్కులర్ సర్జరీ విభాగం వారు ట్రాకియల్ స్టెనోసిస్, రీకన్‌స్ట్రక్షన్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. కడపజిల్లాకు చెందిన పోలే రయ్య అనే 36ఏళ్ల వ్యక్తి బతుకు తెరువు నిమిత్తం కువైట్‌కు వెళ్లాడు. కొన్ని రోజులు ఉద్యోగం చేసిన తరువాత ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది మొదలైంది. అక్కడ హాస్పిటల్‌లో చూపించుకుంటే వ్యాధి చాలా పెద్దదని చెప్పగా అతను తిరిగి కడపకు చేరుకున్నాడు. అక్కడ స్థానికంగా ఉన్న హాస్పిటల్స్‌లో చూపించుకుంటే ఇలాంటి వ్యాధికి ఇక్కడ చికిత్స లేదు. ఇలాంటి క్లిష్టమైన సమస్యకు నెల్లూరు లోని నారాయణ హాస్పిటల్ లో మాత్రమే వైద్యం ఉందని సలహా ఇచ్చారు. అతను నారాయణ హాస్పిటల్ లోని కార్డియో వాస్కులర్, థొరాసిక్ సర్జన్ డా॥ ఎడ్విన్ రవికుమార్‌ని సంప్రదించాడు. కొన్ని పరీక్షల అనంతరం ఈ రోగి ట్రాకియల్ స్టెనోసిస్ అనే వ్యాధితో బాధపడుతున్నాడని, ఆపరేషన్ తప్పనిసరి అని నిర్ధయించారు. ట్రాకియల్ స్టెనోసిస్ అంటే మనిషిలోని గాలితీసుకునే పైపు సంకోచించుకుపోవడం. ఇలాంటి సమస్య చాలా అరుదుగా ఉంటుందని, చాలా కొద్ది మందిలోనే ఉంటుందని తెలిపారు. ఈ [illegible] కు డా॥ ఎడ్విన్ రవికుమార్ [illegible] విజయవంతంగా ఆపరేషన్ [illegible]హించింది. ఆపరేషన్ తరువాత రోగి బాగా కోలుకుని తన దైనందిన పనులు తనే చేసుకుంటున్నాడు. కొన్ని రోజుల తరువాత తిరిగి కువైట్‌లో తన ఉద్యోగంలో చేరడానికి [illegible] మవుతున్నాడు.

ఇలాంటి అరుదైన కేసు ఇంకోకటి జరిగింది. [illegible] గూడూరు వాసి మోహన్ [illegible]కి ట్రాకియల్ స్టెనోసిస్ తోపాటు [illegible] కూడా ఉంది. [illegible] కూడా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఇప్పుడు రోగి బాగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నాడు. ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలు నిర్వహించిన డా॥ ఎడ్విన్ రవికుమార్ 36 ఏళ్ల అపార అనుభవం గల కార్డియో వాస్కులర్ సర్జన్, ఓపెన్ హార్ట్, క్లోజ్డ్ హార్ట్ సర్జరీలే కాకుండా గుండెకు, ఊపిరితిత్తులకు సంబంధించిన అన్ని సమస్యలకు శస్త్రచికిత్సలు నిర్వహించడంలో నిష్ణాతులు.

ఇలాంటి సంక్లిష్టమైన ఆపరేషన్‌లతోపాటు "మినిమల్ ఇన్వేసివ్ కార్డియో సర్జరీ"లు కూడా డా॥ ఎడ్విన్ రవికుమార్ నిర్వహిస్తారు. ఇలాంటి ఆపరేషన్ వల్ల రోగికి చిన్న గాటు మాత్రమే పెడతారు తద్వారా రోగి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. స్వల్ప కాలం మాత్రమే హాస్పిటల్‌లో ఉండి త్వరగా ఇంటికి వెళ్లే అవకాశంఉంటుంది.వారి దైనందిన కార్యక్రమాలలో సాధారణంగా పాల్గొనే అవకాశం ఉంటుంది.ఈ మధ్య కాలంలోనే ఇలాంటి రెండు మినిమల్ ఇన్వేసివ్ సర్జరీలు చేశారు.

1.అయోర్టిక్ 2. ASD క్లోజర్ సర్జరి.

ఇలాంటి అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్‌లు చేయడానికి అనుభవజ్ఞులైన డాక్టర్లతోపాటు సుశిక్షితులైన పారా మెడికల్ సిబ్బంది , అన్నింటిని మించి అధునాతనమైన పరికరాలు, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆపరేషన్ థియేటర్లు ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా ప్రాంతంలో ఒక్క నారాయణ హాస్పిటల్ లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని హాస్పిటల్ సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి, కార్డియోథొరాసిక్ సర్జన్ డా॥ ఎడ్విన్ రవికుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా॥శ్రీరాంసతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## శస్త్ర విజయాలు

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,

ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్),

డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్),

డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)

డాక్టర్ శ్రీరామ్ సతీష్ (ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్)

డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్),

డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),

డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),

సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం),

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి